క్లుప్తంగా

ప్రైవేటు పాఠశాలలకు 34 మంది ఎంపిక

మాకవరపాలెం : ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు 34 మంది విద్యార్థులు ఎంపిక య్యారని ఎంఈవో మూర్తి తెలిపారు. ఆయన శనివారం మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం సెక్షన్–12 (1)సి ప్రకారం ఒకటో తరగతిలో ప్రవేశాలకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు దరఖాస్తులు చేశారన్నారు. వీరిలో 34 మంది విద్యార్థులు ఎంపికయ్యా రన్నారు. తల్లిదండ్రులు వెంటనే ఆయా పాఠ శాలల్లో పిల్లలను చేర్పించాలని సూచించారు.

యోగా కేంద్రాన్ని పరిశీలించిన డీపీవో


ఎంపీడీవో మేరీరోజ్‌కు సూచనలు ఇస్తున్న శిరీషారాణి

గొలుగొండ: కృష్ణదేవిపేట గ్రామ పరిధిలో అల్లూరి పార్కులో జరుగుతున్న యోగా శిక్షణ తరగతులను జిల్లా పంచాయతీ అధికారిణి శిరీ షారాణి శనివారం పరిశీలించారు. శిక్షణ తీసు కున్నవారు గ్రామాల్లో ప్రజలకు యోగాపై అవ గాహన కల్పించే విధంగా శిక్షణ పొందాలని తెలిపారు. అనంతరం ఆమె ఏఎల్‌పురంలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రతి గ్రామంలో తడి–పొడి చెత్తను సేకరించి సేంద్రియ ఎరువులు తయారు చేయాలని ఎంపీడీవో మేరీరోజ్‌కు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో మురుగు నీటి కాలువలు శుభ్రం చేయించాలన్నారు.

రోడ్లకు ఇరువైపులా చెత్త తొలగింపు

గొలుగొండ : చోద్యం గ్రామ పంచాయతీ పరి ధిలో రోడ్లకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను వాహనాలతో తొలగింపు కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ ఆదపురెడ్డి గోపాలకృష్ణ, పంచాయతీ అధికారులు ఆధ్వర్యంలో చోద్యం ప్రధానమార్గానికి ఇరువైపులా చెత్త తొలగింపు నిర్వహించారు. గ్రామంలో మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు. తాగునీటి పథకాలు వద్ద శుభ్రం చేయించారు.

రోలుగుంటలో పింఛన్ల పంపిణీ


దివ్యాంగుడికి అధికారులతో కలిసి పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజు

రోలుగుంట : మండలంలో పలు గ్రామాల్లో శని వారం జూన్ నెల పింఛను కార్యక్రమాన్ని ఎంపీ డీవో వి.ఎస్. నాగేశ్వరరావు పర్యవేక్షణలో శని వారం నిర్వహించారు. మండలకేంద్రం రోలు గుంటలో ఒక వీధిలో పింఛన్ల పంపిణీ కార్యక్ర మంలో చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎ స్.రాజు పాల్గొని దివ్యాంగుడికి తహసీల్దార్ ఎస్.నాగమ్మ, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు గుములూరి చంద్రమౌళితో కలసి పింఛను అం దజేశారు. ఎంపీటీసీ కృష్ణ, పాలకేంద్రం అధ్యక్షుడు రుత్తల శ్రీను పాల్గొన్నారు.

సిద్ధి వినాయక ఆలయ 12వ వార్షికోత్సవం


వార్షికోత్సవంలో పాల్గొన్న భక్తులు

మాడుగుల : హైస్కూల్ కాలనీలో వెలసిన సిద్ధి వినాయక ఆలయ 12వ వార్షికోత్సవం వైభవం గా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి పం చామృతాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నాతవరంలో ఉచిత వైద్య శిబిరం


శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న సిబ్బంది

నాతవరం : మండల కేంద్రంలో శనివారం కేఎస్ ఆర్ టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో 180 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. నాతవరం గ్రామంలో ఇటీవల అధికంగా సీజన్ వ్యాధులు వ్యాపించడంతో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ పరీక్షలు చేసేం దుకు రూ.1500 విలువ గల కిట్లతో పాటు మం దులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు పావని, దేదీప్య నాతవరం ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, మాజీ ఎంపీపీలు విజయ కుమార్ కొండబాబు పాల్గొన్నారు.


ప్రధాన గేట్ల లీకేజీ ద్వారా పోతున్న సాగునీరు 31ఎన్‌పియం


నీరు లేక అడుగంటిన వెర్రిగెడ్డ ఆనకట్టలో గర్భం

అధికారుల నిర్లక్ష్యం..
రైతులకు శాపం

- లీకేజీలతో సాగునీరు వృథా
- భారీ వర్షాలు కురిసినా వెర్రిగెడ్డ ఆనకట్టలో నిల్వ ఉండని నీరు
- 5వేల ఎకరాలకు ఖరీఫ్‌లో సాగునీరు ప్రశ్నార్థకం


పంట కాలువలో ప్రవహిస్తున్న లీకేజీ నీరు

నాతవరం : ప్రధాన గేట్ల నుంచి లీకేజీ కారణంగా సాగునీరు నిత్యం వృథాగా పోతోంది. వెర్రిగెడ్డ ఆనకట్టులో నీరు నిల్వ ఉండడం లేదు. మర్రిపాలెం పంచాయతీ శివారు, పొట్టిపాలెం గ్రామ సమీపం లో వెర్రిగెడ్డ ఆనకట్ట ఉంది. దీనిపై ఆధారపడి ఖరీఫ్ సీజన్‌లో మర్రిపాలెం, వెన్నలపాలెం, డొంకాడ, బాపన్నపేట, మాదంపూడి, డి.యర్రవరం, ములగ పూడి, యరంకపేట తదితర గ్రామాల పరిధిలో సుమారుగా 5వేలు ఎకరాల ఆయకట్టు ఉంది. వెర్రిగెడ్డ ఆనకట్టు పరిధిలో పంట పొలాలకు నీరు ప్రవహించే ప్రధాన కాలువలకు ఇటీవల సిమెంట్ లైనింగ్ పనులు చేశారు. తర్వాత నెల రోజులుగా వెర్రిగెడ్డ ఆనకట్టు ప్రధాన గట్టును ఉపాధి హామీ పథకంలో మట్టితో గట్టును పటిష్టం చేశారు. ఆన కట్టు గర్భంలో పూడికతీత మట్టి పనులు చేస్తు న్నారు. వెర్రిగడ్డ ఆనకట్టు ప్రధాన గేట్లు శిథిలం కావడంతో లీకేజీ ద్వారా ఎప్పుడు నీరు అప్పుడే వెంటనే కాలువల్లో బయటకు పోతుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వెర్రిగెడ్డ ఆనకట్టులో నీరు చేరుతుంది. ఖరీఫ్ పంట సాగుకు నీరు ఢోకా ఉండ దంటూ ఆయకట్టు రైతులు ఆశతో ఎదురుచూస్తు న్నారు. వెర్రిగెడ్డ ఆనకట్టలో ప్రస్తుతం పరిస్థితి చూస్తే లీకేజీతో నీరు పోవడంతో నీటి మట్టం అడుగంటిపోయి దర్శనమిస్తుంది. కాలువలో ప్రవహించే లీకేజీ నీరు కొత్త వారు చూస్తే గేట్లు ఎత్తి నీరు ఆయకట్టుకు విడుదల చేసినట్టుగా ఉంది. మండలంలో తాండవ రిజర్వాయరు ఉన్నప్పటికీ మర్రిపాలెం డి.యర్రవరం పంచాయతీలతో పాటు ఎం.బెన్నవరం పంచాయతీలో రెండు గ్రామాలకు తాండవ ప్రాజెక్టు నీరు ప్రవహించదు. ఈ గ్రామాలు తాండవ రిజర్వాయర్‌కు ఎత్తు ప్రాంతం లో ఉండడంతో వెర్రిగెడ్డ ఆనకట్టు నీటిపై ఆధార పడి ఖరీఫ్ సీజన్‌లో వరి పంట ఈ ప్రాంత రైతులు సాగు చేస్తుంటారు. ఈ ఏడాది వాతావరణం బాగుంది.. వర్షాలు పడుతున్నాయి.. వెర్రిగెడ్డ ఆనక ట్టలో నీటిమట్టం బాగుంటుందని రైతులు ధీమాతో ఉన్నారు. కళ్ల ముందే గేట్ల లీకేజీ ద్వారా నిత్యం నీరు వృథాగా పోతుండే ఆనకట్టలో నీటిని ఆపడానికి ఉపాధి పథకంలో మట్టితో తాత్కాలికంగా కప్పి ఉం చారు. అయితే భారీ వర్షం కురవడంతో ఆ మట్టి కొట్టుకుపోయి మళ్లీ నీరంతా వృథాగా పోతున్నది. ఈ విషయంపై చిన్న తరహా సాగు ఇరిగేషన్ జేఈ రవిని వివరణ కోరగా నిధులు లేక పనులు చేయ లేదని తెలిపారు. నాతవరం మండలంలో చిన్న తరహా సాగు నీటి సంఘాలు 7వరకు ఉన్నా యన్నారు. వాటిని కనీసం మరమ్మతులు చేసేం దుకు రూ.3 కోట్లు నిధులు అవసరమని ప్రతిపాద నలు చేశామన్నారు. ప్రభుత్వం నిధులు ఇచ్చిన వెం టనే పనులు చేస్తామని వెర్రిగెడ్డ ఆనకట్టు లీకేజీ సమస్య తన దృష్టిలో ఉందన్నారు.


వెర్రిగెడ్డ ఆనకట్ట గట్టు పటిష్టానికి తాత్కాలిక చర్యలు

50 శాతం రాయితీపై పాడి రైతులకు పశుదాణా

కె.కోటపాడు : కాన్సన్‌ట్రేట్ ఫీడ్‌తో పశువులకు పోష కారం అందుతుందని చౌడువాడ పశువైద్యాధికారి సింహాచలంనాయుడు అన్నారు. పశుసంవర్ధకశాఖ ద్వారా కె.కోటపాడు మండలానికి వచ్చిన కాన్సన్ ట్రేట్ ఫీడ్(పశుదాణా)ను శనివారం పాడిరైతులకు పంపిణీ చేశారు. మార్కెట్‌లో కాన్సన్‌ట్రేట్ ఫీడ్ 50 కిలోల బస్తా ధర రూ.1100 ఉండగా ప్రభుత్వం 50 శాతం రాయితీపై రూ. 550లకు అందిస్తున్నట్టు తెలి పారు. ఈ పశుదాణాను ప్రతి రోజు రెండు సమ యాల్లో పశువులకు అందించాలని, పాల దిగుబడి, పాలలో వెన్నశాతం పెరుగుతుందని పశువైద్యా ధికారి తెలిపారు. మండల వ్యాప్తంగా 241 బస్తాలను రైతులకు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో కొరువాడ పశువైద్యాధికారి సిహెచ్.వై.నాయుడు, సమీరా, పశువైద్య సహాయకులు త్రినాథ్, కె.గోపి, శివకు మార్, తేజ పాల్గొన్నారు.

దేవరాపల్లి : ప్రభుత్వం రాయితీపై సరఫరా చేస్తున్న పశుదాణాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి అన్నారు. ఎ.కొత్తప ల్లి రైతు భరోసా కేంద్రంలో పశు సంవర్ధకశాఖ ద్వారా యాభై రాయితీపై సరఫరా చేసిన పశు దాణా బస్తా లను సర్పంచ్ చింతల సత్యవెంకటరమణ సమక్షం లో పాడి రైతులకు శనివారం అందజేశారు. ఈ సంద ర్భంగా ఎం.అలమండ పశువైద్యాధికారి కె.మంజు షారాణి మాట్లాడుతూ మండలంలోని మొదటి దశలో 220 బస్తాల దాణాను కేటాయించారన్నారు. కాశీపు రంలో సర్పంచ్ వరలక్ష్మి చేతుల మీదుగా పశుదాణా బస్తాలు అందజేశారు.


పాడి రైతులకు పశుదాణాను పంపిణీ చేస్తున్న పశువైద్యాధికారి సింహాచలంనాయుడు

నిర్లక్ష్యం చూపిన కాంట్రాక్టర్‌ను తొలగించాలి

- తాచేరు వంతెన, డైవర్షన్ పనులు పూర్తి చేయాలి
- కూటమి నేతలు డిమాండ్

బుచ్చెయ్యపేట : భీమునిపట్నం, నర్సీపట్నం (బీఎన్) రోడ్డులో ప్రధాన రోడ్డులో విజయరామరా జుపేట డైవర్షన్ రోడ్డు పనులు, వంతెన నిర్మాణ పనులు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్‌ను తొలగించి కొత్త వారికి పనులు అప్ప గించాలని కూటమి నేతలు డిమాండ్ చేశారు. శని వారం జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పి.వి.ఎస్. ఎన్ రాజు, బీజేపీ సీనియర్ నాయకులు ఈర్లె శ్రీరా మూర్తి, సీడీసీ మాజీ చైర్మన్ కర్రి తమ్మునాయుడు తదితరులు గతంలో కూలిన విజయరామరా జుపేట తాచేరు వంతెన, శిథిలమైన తాచేరు డైవర్షన్ రోడ్డును పలు గ్రామాల నాయకులతో కలిసి పరిశీ లించారు. ఈ సందర్భంగా గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వంతెన, డైవర్షన్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, టీడీపీకి చెందిన కాం ట్రాక్టర్ పనులు చేయకపోవడంతో పనులు నిలిచి పోయాయని పలువురు వివరించారు. దీంతో అధి కారులు తక్షణం డైవర్షన్ రోడ్డు పనులు, వంతెన పనులు చేయకపోతే ప్రజల తరఫున ఉద్య మిస్తామని కూటమి నేతలు అన్నారు. కార్యక్రమం లో దాడి సూరి నాగేశ్వరరావు, దొండా సన్యాసి రావు, సాయి, సయ్యపురెడ్డి నవీన్, దాడి పెద గోవింద, రసూల్,మానీలు పాల్గొన్నారు.

నేటి నుంచి రేషన్ దుకాణాల్లో సరుకుల పంపిణీ

బుచ్చెయ్యపేట : రేషన్ షాపుల ముందు నిత్యావసర వస్తువులు కోసం క్యూ కట్టే రోజులు మళ్లీ రాను న్నాయి. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో లబ్ధిదా రుల ఇంటి వద్దకే ఎండీయూ వాహనదం ద్వారా నిత్యవసరాలు అందించిన సదుపాయానికి కూటమి ప్రభుత్వం మంగళం పాడింది. ఎండీయు వాహనాలను పూర్తిగా నిలిపి వేసింది. ఈ నెల ఒకటి ఆదివారం నుంచి ప్రజలు రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువులు పంపిణీకి అధికారులు చర్యలు చేపట్టారు. మండలంలో ఉన్న 47 రేషన్ డిపోలు ద్వారా బియ్యం, పంచదార అందించేం దుకు స్టాక్‌ను అందుబాటులో ఉంచారు. నాడు వైఎ స్సార్ ప్రభుత్వంలో మండలంలో 35 పంచాయి తీల్లో 14 ఎండీయు వాహనాలు ద్వారా 20,648 కుటుంబాల్లో 57,304 మంది లబ్ధిదారులకు నిత్యవ సర వస్తువులు నేరుగా ఇంటికే అందించేవారు.

ఖైనీ, గుట్కాలు అమ్మితే కఠిన చర్యలు

గొలుగొండ : నిషేధిత ఖైనీ, గుట్కా, పాన్‌పరాగ్ వంటి మత్తు పదార్థాలు కిరాణా షాపులు ఇతర ప్రాంతాల్లో అమ్మకాలు చేస్తే కేసులు నమోదు చేస్తామని గొలుగొండ ఎస్‌ఐ రామారావు హెచ్చ రించారు. ఆయన సిబ్బందితో గొలుగొండ, జోగుంపేట, చీడిగుమ్మల, ఎర్రవరం, కొత్త మల్లంపేట తదితర ప్రాంతాల్లో కిరాణా షాపు లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా ప్రతి గ్రామంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో గొలుగొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుతో బహుళ ప్రయోజనాలు


చిననందిపల్లిలో నవదాన్యాల పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు

దేవరాపల్లి: తొలకరికి ముందు నవ ధాన్యాలను సాగు చేయడం ద్వారా బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని జిల్లా వ్యవసాయ అధికారి బి. మోహన్‌రావు సూచించారు. మండలంలోని చిన నందిపల్లి, మారేపల్లి గ్రామాలలో శనివారం క్షేత్ర స్థాయి సందర్శన చేశారు. నవధాన్యాలు సాగు తో నేల గుల్లబారి వానపాములు వృద్ధి చెం దుతాయన్నారు. భూసారం పెరిగి, నేలలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఖరీఫ్ సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సూచనలు చేశారు. ఆయన వెంట మండల వ్యవ సాయ విస్తరణ అధికారి ఎస్.కిరణ్‌కుమార్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు బాలు, కె.సత్యారావు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినోత్సవం విజయవంతం చేయండి

బుచ్చెయ్యపేట : ఈనెల 4వ తేదీన చోడవరంలో తలపెట్టిన వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.అ చ్చింనాయుడు కోరారు. శనివారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధి ష్టానం పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదవుతున్నా పేదలకు ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అందించకుండా మోసం చేయడంపై చోడవ రంలో నాలుగో తేదీన వెన్నుపోటు దినోత్సవ కార్య క్రమం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జి గుడివాడ అమర్ నాథ్, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చా ర్జి కరణం ధర్మశ్రీ ఇతర ముఖ్య నేతలు పాల్గొంటా రన్నారు. అన్ని గ్రామాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,ముఖ్య నాయకులు,కార్య కర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

మెరిట్ విద్యార్థులకు సత్కారం


టెన్త్ మండల టాపర్ గాయత్రిని సత్కరిస్తున్న సీఐ అప్పలరాజు, జవహర్ క్లబ్ ప్రతినిధులు

చోడవరం : విద్యార్థులు క్రమశిక్షణతో విద్య అభ్య సిస్తే మంచి ఫలితాలు వస్తాయని చోడవరం సీఐ అప్పలరాజు అన్నారు. స్థానిక జవహర్‌క్లబ్‌లో క్లబ్ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశా లలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు పోతల ప్రకాశరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చోడవరం జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఇటీవల పదో తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థిని గాయత్రిని సత్కరించారు. పేదకుటుం బానికి చెందిన ఈ విద్యార్థి ఉన్నత చదువుల కోసం క్లబ్ తరపున రూ.10వేలు అందజేశారు. కార్యక్ర మంలో కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు, న్యాయవాది మంథా గౌరీశంకర్ పాల్గొన్నారు.

మాడుగులలో వాటర్ ప్లాంట్ ప్రారంభం


వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న షేక్ ఉన్నీసా, తదితరులు

మాడుగుల : మాడుగులలో కోఆప్షన్ మెంబర్ షేక్ ఉన్నీసా ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారం భించారు. తక్కువ ధరలకు గ్రామస్తులకు సురక్షిత మినరల్ వాటర్ అందజేయడానికి ఈ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అయిందని ఉన్నీసా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనాదు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘనంగా కల్యాణ వేంకటేశ్వరుని పెళ్లిరాట

మాడుగుల రూరల్ : కె.జె.పురం జంక్షన్‌లో గల కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి కల్యాణోత్సవా లకు అంకురార్పణ చేశారు. శనివారం ఉదయం స్వామి వారి ఆలయ ప్రాంగణంలో పెళ్లిరాట వేశారు. ఈ నెల 6వ తేదీన స్వామి వారి కల్యాణం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రామకొండలరావు, ఉత్సవ కమిటీ కన్వీనర్ అప్పలనాయుడు పాల్గొన్నారు.


ఆలయం వద్ద పెళ్లిరాట వేస్తున్న దృశ్యం

వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్టాపన

రావికమతం : కొత్తకోటలో శనివారం గోవిందమ్మ సమేత వీర బ్రహ్మేంద స్వామి ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభం ప్రతి ష్టాపన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనం గా నిర్వహించారు. ఆలయం వద్ద సోమవారం అన్న సమారాధన కార్య క్రమం నిర్వహిస్తున్నట్టు విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం పెద్దలు తెలిపారు. సర్పంచ్ లోవరాజు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ సత్యదేవ పాల్గొన్నారు.


ధ్వజస్తంభం ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ముగిసిన చిత్రకళ వేసవి శిక్షణ శిబిరం


విద్యార్థులకు ధ్రువపత్రాలు అందిస్తున్న దృశ్యం

చోడవరం : చోడవరం చిత్రకళా నిలయం ఆధ్వర్యం లో నెలరోజుల పాటు నిర్వహించిన ఉచిత వేసవి శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిశాయి. 45 మం ది విద్యార్థులు శిక్షణ పొందారు. వారికి సర్టిఫికెట్లు అందజేశారు. చిత్రకళానిలయం నిర్వాహకుడు బొడ్డేడ సూర్యనారాయణ, సంస్కార భారతి సంస్థ ప్రతిని ధులు శర్మ, కొమ్మోజు భాస్కర్, నాగేశ్వరరావు, విశ్వ నాథ్, నాగభూషణం, ఆర్క్ ప్రసాద్ పాల్గొన్నారు.

ముగిసిన ఆంగ్ల శిక్షణ తరగతులు


శిక్షణ ఇచ్చిన గంగరాజును సత్కరిస్తున్న నిర్వాహకులు

రావికమతం : కొత్తకోట ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి ఉచిత స్పోకెన్ ఇం గ్లిష్ శిక్షణ శిబిరం శనివారంతో ముగిసింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆంగ్ల సబ్జెక్టుపై మరింత పట్టు సాధించేలా ఈ నెల 1వ తేదీ నుంచి 31 వరకు ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణను ఏర్పాటు చేశారు. శిక్షణకు 85 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరికి బోధన జరి పిన కాగిత గంగరాజును శాలువాతో సత్కరించారు.

ముగిసిన ఉచిత వేసవి యోగా శిక్షణ తరగతులు

నెలరోజుల్లో యోగాసనాల్లో అబ్బురపరిచిన చిన్నారులు


దేవరాపల్లిలో యోగా సాధన చేస్తున్న తహసీల్దార్ లక్ష్మీదేవి, ఎంపీడీవో సువర్ణరాజు


ఏకపాద రాజకపోతాసనంలో చిన్నారి నాగ చిన్మయి


గర్భాసనంలో విద్యార్థి దిలీప్

దేవరాపల్లి : అనకాపల్లి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన వేసవి ఉచిత యోగా శిక్షణ తరగతులు శనివారంతో ముగిసాయి. ఈ నెల ఒకటో తేదీన ప్రారంభమైన యోగా శిక్షణ తర గతులు యోగా గురువు గెడ్డం నగేష్ పర్యవేక్షణలో నెల రోజులు సాగాయి. శిక్షణ తరగతులకు విశేష స్పందన లభిం చింది. మండల వ్యాప్తంగా 26 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరై ప్రావీణ్యం పొందారు. నెల రోజుల వ్యవధిలోనే కఠిన తరమైన యోగాసనాలు టిటిబాసానం, నటరాజసనం, గండబెరుండాసనం , వ్యాఘ్రాసనం, వృశ్చికాసనం, గర్భాసనం, కోకిలా సనాలను అవలీలాగా వేసి ఔరా అనిపించారు. శిక్షణ పొందిన వారికి ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) నుంచి ధ్రువపత్రాలను త్వరలో అం దజేయనున్నట్టు యోగా గురువు గెడ్డం నగేష్ తెలిపారు.

యోగా సాధనతో ఒత్తిడి దూరం

దేవరాపల్లి: యోగా సాధన చేయడం ద్వారా ఒత్తిడిని జయిం చడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం పొందచ్చునని స్థానిక తహసీల్దార్ లక్ష్మీదేవి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం సచివాలయ సిబ్బంది, మం డల స్థాయి అధికార్లుకు యోగాపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌తో పాటు ఎంపీడీ వోసువర్ణరాజు, పంచాయతీ కార్యదర్శులు యోగా సాధన చేశారు.

వైఎస్సార్‌సీపీ యూత్ జాయింట్ సెక్రటరీగా వరుణ్


సిహెచ్.వరుణ్

నర్సీపట్నం : పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జాయింట్ సెక్రటరీగా చింతకాయల వరుణ్ ఆలియాస్ దొరను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. తనకు ఈ అవకాశం కల్పించిన పార్టీ అధ్య క్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌కు వరుణ్ ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ పటిష్టతకు శాయ శక్తులా కృషి చేస్తానని వరుణ్ తెలిపారు.

పొగాకుతో క్యాన్సర్ ముప్పు

కె.కోటపాడు : పొగాకు ఉపయోగించే వారికి త్వరగా క్యాన్సర్ వ్యాధి సోకే అవకాశాలున్నాయని లంకవాని పాలెం పీహెచ్‌సీ హెల్త్ అసిస్టెంట్ పి.త్రినాథ్ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఎ.కోడూరులో శనివారం అవగాహన ర్యాలీని వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఎంఎల్‌హెచ్‌పీ శాం తి, ఏఎన్ఎం లక్ష్మి, సంతోషికుమారి పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

కె.కోటపాడు : వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శని వారం చౌడువాడ శాఖా గ్రంథాలయంలో క్విజ్‌పోటీలు నిర్వహించారు. సీనియర్, జూనియర్ విభాగాల్లో క్విజ్ పోటీలు జరిపారు. క్విజ్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యా ర్థులకు శిబిరం ముగింపు రోజున బహుమతులు అంద జేస్తామని గ్రంథాలయాధికారి పద్మావతి తెలిపారు.

గురుకులం ప్రిన్సిపాల్‌గా విక్టర్‌పాల్


బాధ్యతలు స్వీకరించిన విక్టర్‌పాల్

దేవరాపల్లి : తెను గుపూడి డా. బీఆర్. అంబేడ్కర్ గురు కుల విద్యాలయం రెగ్యులర్ ప్రిన్సిపా ల్‌గా ఎస్.విక్టర్ పాల్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌గా పని చేసిన పి. రఘు వేరే చోటుకు బదిలీ అయ్యారు. ఇటీవల జరిగిన బదిలీల్లో పదోన్నతిపై గ్రేడ్–2 ప్రిన్సిపాల్‌గా ఎస్. విక్ట ర్‌పాల్ స్థానిక గురుకుల విద్యాలయంలో విధుల్లో చేరారు. ఆయనకు ఉపాధ్యా యులు, అధ్యాపకులు, సిబ్బంది శుభాకాం క్షలు తెలియజేశారు.

షటిల్ పోటీలు ప్రారంభం


షటిల్ పోటీలు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నాతవరం : మండల కేంద్రంలో ఈ నెల 3న శ్రీకోటమ్మ తల్లి పండగ సందర్భంగా షటిల్ పోటీలు ఏర్పాటు చేశామని నాతవరం ఉప సర్పంచ్, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు కరక అప్పలరాజు తెలిపారు. దివంగత నేత వైఎస్సార్‌సీపీ నాయకుడు అంకంరెడ్డి జమీలు సైన్యం ఆధ్వర్యంలో ఈ పోటీలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మాజీ ఎంపీపీ కొండబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మాణిక్యం, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ, మాజీ సభ్యుడు సీతారామమూర్తి, నూకాలమ్మతల్లి ఆలయ మాజీ చైర్మన్ శ్రీరామమూర్తి, నాతవరం వైఎఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు లచ్చబాబు పాల్గొన్నారు.

ఘనంగా రాధాకృష్ణుల తీర్థం

మాడుగుల రూరల్ : మండలంలో కె.జె.పురం దబ్బకుంటు రహదారిలో గల శ్రీ రాధాకృష్ణుల తీర్థం శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామి వారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి భారీ స్థాయిలో అన్నసమారాధన జరిపారు. సాంస్కృతిక కార్యక్రమం ప్రదర్శించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, ఐహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నర్సీపట్నం డివిజన్:
నర్సీపట్నం, పాయకరావుపేట : 9010234557
చోడవరం : 9010210265
మాడుగుల : 9010546644
Office mail : sakshiadvtvsp@gmail.com